కుడి ఎడమల దగా తెలియని ఆడపిల్ల తండ్రికి జరిగిన మోసం!

# దోపిడీ




ఎండాకాలం...

రాత్రి ఎనిమిది గంటలవేళ మిద్దెమీద మంచంమీద వెల్లకిలా పడుకుని దీర్ఘాలోచన లో మునిగి వున్నాడు రమణమూర్తి.

రెండు రోజుల క్రితం చెల్లెలినుండి ఉత్తరం వచ్చింది. తన కూతురికి పెళ్లి సంబంధం నిశ్చయమైందనీ, రెండు నెల్లో ఏదైనా మంచి ముహూర్తం వుంటే ఆ శుభకార్యక్రమం కాస్తా జరిపిస్తాననీ... వ్రాస్తూ చివర్లో ఓ విషయాన్ని జోడించిందామె. అబ్బాయికి పాతికవేల నగదు, రెండు తులాల బంగారం, బట్టలు, ఉంగరం, వాచీ మొదలైనవన్నీ పెట్టి పెళ్లి జరిపించాల్సి వుంటుంది కాబట్టి దాదాపు యాభైవేల పైచిలుకు ఖర్చు అంచనా వేసి, అందులో కొంతయినా తను సాయమందించక తప్పద నీమా...

ఆ విషయం గురించే అతను దీర్ఘాలోచన లో వున్నాడు.

భార్య మెట్లదాకా వచ్చి "భోజనం చేయరా?" అనడిగింది భర్తనుద్దేశించి.

"అదుండనీగానీ నువ్విలారా...." పిలిచాడు భార్యని.


ఆమె వచ్చి — అతని ప్రక్కనే కూర్చుంది.

"మధ్యాహ్నం సుశీలనుండి ఉత్తరం వచ్చింది" ప్రారంభించాడు ఉపోద్ఘాతంగా.

అంతా వివరించి చెప్పి — చివర్న పేర్కొన్న విషయంకూడా వివరించాడు.

ఊర్మిళ — అతని భార్య — అతని మాటలంతా విని —

"మరేం చేద్దామనుకుంటున్నారు?" అ




ని ఎదురు అతనినే ప్రశ్నించింది.

"అది తోచకనే కదా నిన్ను సలహా అడిగింది" రమణమూర్తి కంఠంలో విసుగు ధ్వనించింది.

"మీ ఫ్రెండు రామచంద్రయ్య ఐదువేలు ఇవ్వాలిగా! అడగండి. ఇచ్చికూడా నాలుగు నెలలవుతోందిగా! దాని జతకు మరో ఐదువేలు ఎక్కడైనా అప్పుతెచ్చి...

ఇద్దాం. పదివేల సాయం చాలదూ?'' తనలో తాను అనుకుంటున్నట్లుగానే అయినా, గట్టి గానే అంది ఊర్మిళ చివరి మాటలని.

నిస్పృహగా తల పంకించాదు రమణ మూర్తి.

రామచంద్రయ్యకి ఏదో అవసరముందం టే — ఐదువేలు సర్దినమాట వాస్తవమే. ఆయన రెండు నెలల్లో తిరిగి వాపస్ చేస్తానన్న విషయమూ నిజమే. కానీ ఆయన చెప్పిన రెండు నెలల గడువు రాబోయే ఏ నెలల్లో పూర్తవుతాయో తెలియదు రమణ మూర్తికి. అందుకే నాలుగు నెలలైనా ఇంకా ఆ మొత్తం వసూలు కాకుండా అలాగే వుండిపోయింది.

అతనిమీద నమ్మకముంచి పనులు చేస్తే, అమ్మాయి పెళ్లయి మళ్లీ పురుటికి పుట్టింటి కి వస్తుందిగానీ, మరేదైనా ఆలోచించు'' అన్నాడు రమణమూర్తి.

''పెళ్లికి ఇంకా టైముందిగా! అప్పుడే ఎందుకింత హైరానా... ముందు భోంచేద్దు రుగాని రండి! అవతల పిల్లలు ఆకలితో, మీకోసం ఎదురుచూస్తున్నారు'' అంటూ ఊర్మిళ తొందర చేయడంతో తప్పనిసరిగా భోజనానికి లేచాడు రమణమూర్తి.

○ ● ○

వారం రోజుల తరువాత — రమణమూ ర్తితో చెప్పింది ఊర్మిళ.

''ఎదురింటి అనసూయమ్మగారు చీటి వేయమంటుంది. ఏం చేద్దామంటారు?

చీటీ అంటే — పదిమందో పాతికమం దో ఓ చోటచేరి అందరూ సమానమైన మొత్తం ఒకరిదగ్గర వుంచి తమ అవసరాలకు అనుగుణంగా పెద్ద మొత్తంలో కొంత మొత్తాన్ని హ్రాజ్ పాడి దానిని అందరూ సమానంగా కమిషన్ రూపేణా పంచుకోవ డం జరుగుతుంది. అయితే ఇది ఒక్కోసారి పెద్దమొత్తంలో సగం మొత్తం పైగా హ్రా జ్ పాడడంలో పోవడం జరుగుతుంది. ఒకసారి చీటి డబ్బు తీసుకున్న వ్యక్తి ఇంకోసారి చీటి ఎత్తే అవకాశం వుండదు. మిగిలిన నెలల్లో చీటి డబ్బు చెల్లించి, కమిషన్ తీసుకోవడం మినహా మరో అవకా శం లేదు.

''ఎంతట?'' సాలోచనగా అడిగాడు రమణమూర్తి.

''వెయ్యి రూపాయలట. మొత్తం పదిమ ంది'' చెప్పింది ఊర్మిళ.

''అంటే పదివేలన్నమాట'' రమణ మూర్తిలో ఆశ కలిగింది.

''కాని మొదటినెల క్యాషియర్‌గా తనకే కావాలంటుందావిడ'' చెప్పింది.

క్యాషియర్‌కి అందరికన్నా ఎక్కువగా ఓ సౌలభ్యం వుంటుంది. మొదటినెలా ఎలాం టి వడ్డీలేకుండా, మిగతా తొమ్మిదిమంది సభ్యులు వెయ్యిరూపాయల వంతున అంద రూ చెల్లించడంవల్ల ఎలాంటి ఖర్చులేకుండా క్యాషియర్‌కి తొమ్మిదివేల రూపాయలు ఆదాయం లభిస్తుంది. మిగతా రెండవనెలను ండి వరుసగా పదవనెలవరకు అతను అందరి తోపాటు డబ్బు చెల్లించి, కమిషన్ డబ్బులు అందుకోవడం జరుగుతుంది. అంటే న యాపైస పెట్టుబడి లేకుండా పెద్దమొత్తం లో డబ్బు చేతికి అందడంతోపాటు, ప్రతినె ల తాను చెల్లించే వెయ్యిరూపాయలలోంచి ఎంతో కొంత సొమ్ము కమిషన్ రూపంలో అతనికి లభించడం అతనికి లాభం అన్నమా

ట. అయితే సభ్యుల చెల్లింపుతో ప్రమేయం లేకుండా అతను చీటి ఎత్తిన సభ్యుడికి సకాలంలో సొమ్ము చెల్లించాల్సి వుంటుంది.

ఇదంతా పట్టణాల్లోనూ, పల్లెల్లోనూ సర్వసాధారణంగా జరిగే వ్యాపారం. మనిషికి మనిషికి మధ్య నమ్మకమే ఈ వ్యాపారానికి పునాది. కొద్దిమంది సభ్యులు చీటి అయినకాడికి ఎత్తుకుని, క్యాషియర్‌ని మోసం చేయడం కద్దు. అలాంటి పరిస్థితిలో క్యాషియర్ అతని తాలూకు సొమ్ము నష్టపోవడం తప్పనిసరి. ఈ రిస్క్ తీసుకుంటేనేగానీ ఈ వ్యాపారంలో నెగ్గుకు రావడం కష్టం.

"లాప్‌కి సొమ్ము ఇస్తుందేమో అడిగి చూడరాదు?" అడిగాడు రమణమూర్తి.

కొద్దిమంది క్యాషియర్లు తమకు అవసరమంతగా లేకుంటే తమ సొమ్ము ఎంతో కొంత లాభానికి వేరే మెంబర్లకి ఇవ్వడం జరుగుతుంది. లాభాన్ని మిగతా వారికి పంచే అవసరం లేదు. అది వారికే అన్నమాట.

"ఎందుకైనా మంచిది. ఆమెనోసారి అడిగి చూడు. ఇస్తానంటే డబ్బు అవసరమైనా తీరుతుందిగదా!" చెప్పాడు రమణమూర్తి.

"అలాగే!" బదులిచ్చింది ఊర్మిళ.

రామచంద్రయ్యనోసారి కలిసి తనకు ఇవ్వవలసిన ఐదువేలగురించి అడిగి చూడాలనుకున్నాడు రమణమూర్తి.

మరునాడు ఆఫీసుకు బయలుదేరడానికి ముందు అరగంట త్వరగా బయలుదేరాడు. రామచంద్రయ్య ఇల్లు తన ఆఫీసుకు వెళ్లే దారికి కాస్త పక్కగా వుండడంవల్ల వెళ్తూ వెళ్తూ ఆ విషయం కదుపుదామని అనుకున్నాడు.

రామచంద్రయ్య ఇంటికెళ్లి వాకబు చేస్తే — అతను ఇంట్లోనే వున్నట్లు తెలిసింది.

"రా... రా... రమణ! ఏమిటి ఇంత పొద్దున్నే దర్శనం" అడిగాడు రామచంద్రయ్య.

అతని మాటకు సమాధానమివ్వకుండా అతని ఇంటివంక తేరిపారచూశాడు రమణమూర్తి.

ఉన్నత కుటుంబీకులు వుండే ఇల్లులా

## పాపం జాతిపిత



మీరు పొరపాటున బొంబాయిలోని అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్తే — అక్కడ ఓ గదిలో మూల పడివున్న తొమ్మిదివేల అతి అరుదైన మహాత్మాగాంధీ ఫోటోలు చూడవచ్చు. అవి బెర్లిన్‌లోని గాంధీ ఇన్‌ఫర్మేషన్ సెంటర్‌నుంచి వచ్చాయట! *70* వేల రూపాయలు డ్యూటీ కట్టి వాటిని విడిపించుకోవాలని విమానాశ్రయ అధికార్లు అంటున్నారు. గాంధీ స్మారక నిధి మన దేశంనుంచి బెర్లిన్‌కు పంపిన ఈ ఫోటోలు మళ్లీ మన దేశానికి తిరిగిరావడంతో వాటికి డ్యూటీ కట్టాలని అంటున్నారట. చూశారా మహాత్మాజీ... మీరు సంపాదించిన స్వాతంత్ర్య ఫలం!!

— జూపిటర్

వుందిగానీ, మధ్యతరగతి వాళ్ల ఇల్లులా లేదది. రామచంద్రయ్య ఇల్లుకడుతున్నాడని తెలుసుగానీ, మరీ ఇంత అధునాతనమైన ఇల్లని ఊహించలేదు రమణమూర్తి.

ఆశ్చర్యంగా చూసి ఇంట్లోకి ఎప్పుడు మారావ్?'' అడిగాడు రమణమూర్తి.

''అంతా నెలయింది. అన్నట్టు నీకు ఇన్విటేషన్ అందలేదుకదూ! అయాం సారీ!'' నొచ్చుకున్నట్టు అన్నాడుగానీ, అతని మాటల్లో బాధ అంతగా వ్యక్తం కాలేదు. యధాలాపంగా అన్నట్టుగా వుంది.

''డబ్బే లేదన్నావ్! ఇల్లుమాత్రం బాగా కట్టావే!'' రమణమూర్తి గొంతులో విష్మారం ధ్వనించింది.

ఎప్పుడు చూసినా, ఛాయ్ కీ, సిగరెట్లకీ, కిళ్లీలకీ అవతలవాడి జేబు తడిమే రామచంద్రయ్య దాదాపు రెండులక్షలకు పైగా ఖర్చుకాగలిగే ఇంటినికట్టడం ఆశ్చర్యమేగా?

''ఏదో అంతా నీలాంటివాళ్లు ఆదుకోబట్టి ఇంతమాత్రమైనా కట్టామగానీ లేకుంటే నావల్ల అయ్యే పనేనా?'' అన్నాడురామచంద్రయ్య.

ఇంతలో వాళ్ల చిన్నమ్మాయి టీ తీసుకు రావడంతో చెరో కప్పు తీసుకుని తాగుతుండగా అన్నాడు రమణమూర్తి — ''వచ్చేనెల మా చెల్లెలి కూతురి పెళ్లి వుంది రామచంద్రం! నువ్వివ్వాల్సిన ఐదువేలు ఇస్తే...'' ఇంకెలా డైరెక్ట్‌గా అడగాలో అర్థంకానట్టుగా ఆగిపోయాడు రమణమూర్తి.

తనకా విషయం స్ఫురణకు లేనట్టుగా — ''అరరే మర్చేపోయాను రమణమూర్తి. నీకో ఐదువేలు బాకీకదూ! ఛఛ... ఏమని ఈ ఇల్లు కట్టానో అప్పట్నుంచీ మతిమరుపు మరీ ఎక్కువైందయ్యా! రెండునెలల్లో ఇస్తానన్నాను. ఇంతదాకా ఆ విషయమే గుర్తులేదంటే నమ్ము! అయ్యిందేదో అయ్యింది. వారం రోజుల్లో నీ డబ్బు ఇచ్చే పూచీ నాది. ఆలస్యానికి నన్ను మన్నించు'' ప్రాధేయపడుతున్నట్టుగా అన్నాడు రామచంద్రయ్య.

అతని బాధచూసి, తనే బాధపడ్డాడు రమణమూర్తి. ''అయ్యో! నిజంగా మర్చిపోయిన మనిషిగురించి చెడుగా అనుకున్నానే..'' అని.

కాని... బాకీ విషయమే గుర్తులేదన్న మనిషికి, అదే బాకీ రెండు నెలల్లో ఇస్తానన్న విషయం ఎలా గుర్తుందోనని అనుమానం రాలేదు రమణమూర్తికి.

○ ● ○

మరుసటినెల చీటి మూడువేల ఐదువందలకుపాడి తను తీసుకున్నాడు రమణమూర్తి.

చీటి ఎత్తిన తరువాత ఓ చీటి మీద వివరాలు పొందుపర్చి, ఎంత సొమ్ము తనకు రావాలో చెప్పింది అనసూయమ్మ.

మొత్తం చీటి పదివేలలో మూడువేల ఐదువందలు హ్రాజ్ పోగా మిగిలింది ఆరువేల ఐదువందలు. అందులో ఆ నెల మెంబరు డబ్బు వెయ్యి రూపాయలు తీసివేయగా ఐదువేల ఐదువందలు. మెంబరుగా అతను పాడిన హ్రాజ్‌లో అతనికి రావలసిన కమిషన్ మూడువందల యాభై రూపాయలుకాగా వాటికి కలుపగా వచ్చిన మొత్తం ఐదువేల ఎనిమిది వందల యాభై.

అంటే పదివేల చీటిలో రమణమూర్తికి మిగిలింది ఐదువేల ఎనిమిది వందల యాభై రూపాయలు. అంటే సగానికి సగం అందులో మినహాయింపయింది. కాని అతనుమా

తం ప్రతినెల వెయ్యి రూపాయల వంతున ఎనిమిది నెలలు ఇంకా పైకం చెల్లించాల్సి వుంది. అనుకున్న సొమ్ముకు ఇంకా దాదాపు నాలుగువేలకు పైగా అవసరం అలాగే మిగిలిపోయింది.

రామచంద్రయ్య వారం తర్వాత ఇస్తానన్న సొమ్ము దాదాపు నాలుగు వారాలైనా ఇవ్వలేదు.

తనకు రావాల్సిన సొమ్ము మంది దగ్గర వుండిపోయింది. తను తన అవసరాలకు ఇంకొకరితో అప్పుకు బయలుదేరుతున్నాడు. ఏం చేయాలో తోచక తలపట్టుకున్నాడు రమణమూర్తి.

ఈలోగా చెల్లెలి దగ్గర్నుంచి మరో ఉత్తరం వచ్చింది.

ఈ నెల 20వ తారీఖున అమ్మాయి పెళ్లికి ముహూర్తం నిర్ణయించామనీ, తను అడిగిన విషయంలో ఇంతదాకా నీవైపునుండి ఎలాంటి సమాధానం రాలేదనీ, నిష్టురమాడుతూ వారం తరువాత మీ బావగారు అక్కడికి లగ్న పత్రికలతోపాటు వస్తాడనీ, అంతదాకా సొమ్ము రెడీగా వుంచమనీ, ఓవైపు ప్రాధేయపడుతూ మరోవైపు దబాయిస్తూ అది విన్నపమో, ఆజ్ఞో తెలియని రీతిలో ఉత్తరం కొనసాగించిందతని చెల్లెలు.


అది పెళ్లికాకుండా మరో మరో అవసరమైతే తనవల్ల కాదనీ, మరేమార్గమైనా చూసుకోమని ఉత్తరం వ్రాసేవాడే కానీ, ఓ ఆడపిల్ల పెళ్లి విషయంలో బ్రతుక్కు సంబంధించిన విషయంలో అలా చేయలేకపోతున్నాడు.

ఎలాగైనా తనవంతుసాయంగా ఆ పదివేలు అందజేస్తే తన బాధ్యత తీరుతుందనీ, అందుకు ఇంకోచోట ఓ ఐదువేలు అప్పు తేక తప్పదనీ నిర్ణయించుకున్నాడు రమణమూర్తి.

○ ● ○

రమణమూర్తికి ఆఫీసులో తనకు సంబంధించిన అన్ని విషయాలూ చెప్పుకోవడానికి వున్న ఒకే ఒక ఆప్తుడు సూర్యప్రకాష్.

రమణమూర్తిలో వున్న మంచితనం,



మొహమాటం, నిష్కల్మత్వం, నెమ్మదితన ం చాలావరకు వచ్చాయి సూర్యప్రకాష్‌కి.

అదేవిధంగా నిర్మొహమాటత్వం, మా టమీద నిలబడే మనస్తత్వం, సమయానుకూ లంగా నవ్వించడం, ఎవరైనా బాధలో వుంటే సాయపడడానికి ముందుకు రావడం — ఈ లక్షణాలన్నీ సూర్యప్రకాష్‌లో వచ్చిన సుగుణాలు రమణమూర్తికి.

ఆరోజు — ఆఫీసుకు రాగానే — సూర్యాన్ని కలిసి చెప్పాడు రమణమూర్తి. "నీతో ప్రయివేటుగా మాట్లాడాలి. లంచవ ర్లో వీలవుతుందా సూర్యం?"

రాస్తున్న ఫైల్లోంచి తలెత్తి రమణమూర్తి వంక చూసి "ఎనీ ప్రాబ్లం?" అడిగాడు సూర్యప్రకాష్.

"కొద్దిగా క్యాష్‌లోన్ కావాలి" చెప్పాడు రమణమూర్తి.

"లంచవర్లో మాట్లాడదాంలే. అది చా లా పెద్ద సమస్య!" చిన్నగా నవ్వాడు సూర్యప్రకాష్.

ఇబ్బందిగా తనూ నవ్వి "అలాగే" అని తన టేబిల్ వద్దకు నడిచాడు రమణమూర్తి.

ఇద్దరూ లంచవర్లో కలిశాక టిఫిన్ బాక్స్ మూత విప్పదీస్తూ ప్రారంభించాడు సూర్య ప్రకాష్. "ఇప్పుడు చెప్పండి! ఏమిటీ ఏదో క్యాష్‌లోన్ అడిగారు. నేను విన్నది నిజమా? కలగన్నానా?"

"నువ్వు విన్నది నిమే! కొద్దిగా డబ్బు అవసరమైంది" చెప్పాడు రమణమూర్తి.

"అప్పుచేయడం తప్పుచేయడమే మీ దృష్టిలో . తెలిసీ ఆ తప్పెందుకు చేస్తున్నారు?"

"తప్పనిసరిగా తప్పుచెయ్యాలి కాబట్టి" రమణమూర్తిమాటల్లో నిరాశధ్వనించింది.—

"ఎంత?" అడిగాడు సూర్యప్రకాష్.

"ఐదువేలు..." సమాధానం చెప్పాడు రమణమూర్తి.

"అంత పెద్ద మొత్తమా? ఇఫ్ యూ డోంట్ మైండ్... ఎందుకోసమో తెలుసు కోవచ్చా?"

"దానికేం... మా చెల్లెలి కూతురు పెళ్లి. ఈ నెల ఆరవైన జరగనుంది. అందుకోసం" చెప్పాడు రమణమూర్తి.

"ప్రయత్నిస్తాను. ప్రస్తుతానికి నాదగ్గర నయాపైసా లేదు. మీకోసం ఎవరితోనైనా ప్రయత్నించాలి. వేరేవారితో అప్పుతేవడమ ంటే వడ్డీ అడుగుతారేమో" సాలోచనగా అన్నాడు సూర్యప్రకాష్.

అప్పటికే అన్ని రకాలుగా విసిగిపోయా డు రమణమూర్తి ఆ సమస్యతో. ప్రస్తుతాని కి అతని స్థితి ఎలా వుందంటే "తొలిగండం దాటితే తొంభై ఏళ్ల ఆయుష్షు" అన్నంతగా వుంది.

ముందూ వెనుక ఆలోచించకుండా — "వడ్డీ ఎంతయినాఫరవాలేదయ్యా! రెండు మూడురోజుల్లో మా బావగారు వచ్చేవరకు టైముంది. అంతలోగా నీవీ సాయంచేయి... ప్లీజ్..."అర్థింపుగాఅన్నాడు రమణమూర్తి.

"ఇప్పుడేగా మీరు నాకు చెప్పింది. రెండురోజులు నాకుటైమివ్వండి తేగలనన్న నమ్మకంనాకున్నా, తేవడానికి ఆ సమయం అవసరం" చెప్పాడు సూర్యప్రకాష్.

"అలాగే" రమణమూర్తి అతనితో సెల వుతీసుకున్నాడు.

○ ● ○

అన్నమాట ప్రకారం ఆ మరునాడు

రాత్రి అవుతుండగా సూర్యప్రకాష్ ఇంటికి వచ్చి రమణమూర్తికి ఐదువేల రూపాయలు అందజేశాడు.

"థాంక్సయ్యా... సమయానికి సాయంచేశావు" కృతజ్ఞతగాఅన్నాడు రమణమూర్తి.

"దానికేంగానీ — మళ్లీ ఈ ఎమౌంట్ ఎప్పుడిస్తారు?" అడిగాడు సూర్యప్రకాష్.

"ఓ రెండు నెలలు పట్టచ్చు. అవునూ వడ్డీ ఎంత?"

"నెలకు వందకు ఐదు రూపాయలు" చెప్పాడు సూర్యప్రకాష్.

"అంటే నెలకు రెండువందల యాభై అన్నమాట" గుండె బెత్తెడు జారింది రమణమూర్తికి.

"ఉద్యోగంద్వారావచ్చే జీతండబ్బులతో బతికే తను రెండు నెలల్లో ఐదువేలు ఎలా సర్దగలడు?" క్షణంపాటు ఆలోచించి —

"సూర్యం! ఎందుకైనా మంచిది మరో రెండు నెలలు గడువు అదనంగా అడుగు. ఏమో డబ్బు చేతికి రావడం ఆలస్యమవుతుందేమో!" అన్నాడు సూర్యప్రకాష్‌తో.

సూర్యప్రకాష్ అతనివంక జాలిగా చూసి "బాగా ఆలోచించుకో టైం ఎక్కువయ్యేకొద్దీ చెల్లించాల్సిన వడ్డీ పెరుగుతుంది" చెప్పి సెలవు తీసుకుని వెళ్లిపోయాడు.

"తనేమో తనవద్ద వున్న డబ్బుని స్నేహితుడికి సాయంగా, ఎలాంటి వడ్డీ లేకుండా ఇచ్చిన తన అవసరానికి వడ్డీకి తెచ్చుకుంటున్నాడు. ఇదేనేమో తన్నుమాలిన ధర్మం అంటే" అనుకున్నాడు.

ఎలాగైతేనేం — ఆ తరువాత వచ్చిన బావగారి చేతిగుండా లగ్నపత్రిక అందుకుని రెడీగావుంచిన పదివేలు అతనిచేతిలో పోశాడు.


"ఎంతున్నాయ్" అడిగాడు బావగారు.

"పదివేలు బావా!" ఆయన సంతోషపడతాడని అనుకున్నాడుగానీ, ఆ మాట విని పెదవి విరిచి "అంతేనా?ఇంకా మీ చెల్లెలు పాతిక వేలైనా ఇవ్వచ్చునంది. ఈ డబ్బు ఏమూలకి సరిపోతాయ్?" అంటూనే —

## గుడ్డివాడు

*"గుడ్డివాణ్ణిబాబూ! ధర్మం వెయ్యండి!"*
*"ఇదిగో... ఈ అర్ధరూపాయి వుంచుకో...!"*
*"ఇది చెల్లదయ్యా!"*
*"గుడ్డివాణ్ణే అన్నావుగా! నీకెలా తెలిసింది..."*
*"సారీ! నేను మూగవాణ్ణి" నాలుక్కొరుకుకుంటూ అన్నాడా ముష్టివాడు.*

—ఎం.ఆర్.శకుంతల (సికిందరాబాద్)



అయిష్టంగానైనా “సరే! ఏం చేస్తాం? కనీసం పెళ్లివరకైనా ఇంకో ఐదువేలు సర్దుబాటు చెయ్” అంటూ ఇంకా చాలా పన్లున్నాయని, అవి తన బ్యాగ్‌లో వుంచుకుని అప్పటికప్పుడే వెళ్లిపోయాడు.

తను వాటికోసం ఎన్ని తిప్పలుపడింది కూడా ఆయనకు అవసరం లేకపోయింది.

పెళ్లికి వెళ్లిరావడానికి, అమ్మాయిని పెళ్లి పిల్లనుచేయడానికి మరోవేయిదాకా వదిలింది.

అయినా చెల్లెలికి సంతృప్తి కలుగలేదు. అన్నగారిలో డబ్బు వుండీ ఇవ్వడానికి ముందుకు రావడంలేదన్నది ఆమె అభియోగం.

నాలుగు నెలలమకున్నది ఆరునెలలైంది అప్పు తీర్చడానికి. అయినా ఆర్థిక భారం అవకూడదని ఏ నెల వడ్డీ ఆనెల ఇస్తూ వచ్చాడు సూర్యప్రకాష్‌కి.

రామచంద్రయ్య తనకివ్వాల్సిన అప్పు అలాగే వుండింది. ఆ డబ్బు ఇస్తే తన అప్పయినా తీరి నెలనెలా వడ్డీ వడ్డించుకునే బాధైనా తప్పుతుందని మరోసారి రామచంద్రయ్యని కలిశాడు.

“నీ డబ్బు ఇద్దామనే చాలారోజుల క్రిందట ఐదువేలు జమచేశాను రమణ. కానీ మీ ఆఫీసులో పనిచేసే సూర్యప్రకాష్ అర్జంట్‌గా తన మిత్రుడికి అవసరముందంటే ఇచ్చాను. నువ్వూ కలవలేదు నన్ను ఆ తరువాత” అన్నాడు రామచంద్రయ్య.

“ఎన్ని నెలలయింది అతనికి ఇచ్చి” అడిగాడు అనుమానంగా.

“ఆరు నెలలవుతుందేమో....” తనలో తను లెక్కవేసుకుంటూ అన్నాడు రామచంద్రయ్య.

తన అనుమానం మెల్లమెల్లగా నిజమవుతుందేమోనన్న భయంతోనే....

“వడ్డీకిగాని ఇచ్చావా?” అనడిగాడు.

సన్నగా తడబడుతూ — “అబ్బేబ్బే... అదేంలేదు అవసరానికే...” అన్నాడు రామచంద్రయ్య.

ఆ కలవరపాటులోనే నిజం గ్రహించాడు రమణమూర్తి.

“కుడిఎడమల దగదగా...” అనుకోకుండా వుండలేకపోయాడు రమణమూర్తి.

○ ● ○

